పెండింగ్‌లో ఉన్న రూ. 6400 కోట్ల ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలి

- జీవో నెంబర్ 77 రద్దు చేయాలి
- విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో కూటమి విఫలం
- ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు సాయికుమార్

విశాలాంధ్ర-పలాస: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న 6400 కోట్ల రూపాయల ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని, జీవో నెంబర్ 77ను రద్దు చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు కె.సాయికుమార్ డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా శుక్రవారం కాశీబుగ్గ గాంధీ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు సాయికుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని, పీజీ విద్యార్థులకు శాపంగా మారిన జిఓ నెంబర్ 77 ను వెంటనే రద్దు చేయాలని, పిపి విధానంలో 10 మెడికల్ కాలేజీలు కార్పొరేట్ వ్యక్తులకు లీజుకి ఇవ్వడాన్ని తక్షణమే విరమించు కోవాలని డిమాండ్ చేశారు. అలాగే పెండింగ్ లో ఉన్న 6400 కోట్ల ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలు విడుదల చేయాలని, 2020-21,22,23 విద్య సంవత్సరంలో పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లు కళాశాల యాజమాన్యం ఇవ్వకుండా కుంటి సాకులు చెబుతున్నారని అన్నారు. కళాశాలలకు ప్రభుత్వం నుంచి ఫీజు రియంబర్స్ మెంట్ డబ్బులు పడలేదని, అవి పడితేనే విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేస్తా మని కళాశాల యాజమాన్యాలు తెలియజేస్తున్నారని పేర్కొన్నారు. కళాశాలలు నడుపుకోవాలన్నా కూడా పాఠాలు చెప్పే అధ్యాపకులకు జీతాలు ఇవ్వాలని.. అలా ఉన్న సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వం నుంచి కళాశాలకు విద్యార్థులకు రావాల్సిన బకాయిలు 6400 కోట్లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పేద విద్యార్థులకు ఉన్నత చదువుల దూరం చేసే జీవో నెంబర్ 77 రద్దు చేయాలని, విద్యార్థులందరికీ ఫీజు రియంబర్స్ మెంట్ అందక 77 జీవో ఉండడం వల్ల యూనివర్సిటీ కేంద్రాల్లో ఉన్నత విద్యకు విద్యార్థులు రాష్ట్రంలో దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు సోమేశ్, రవికుమార్, కిరణ్ రాజు పాల్గొన్నారు.

ప్రకృతి ప్రేమికుడు చిన్నాచారి మృతి : గ్రీన్ ఆర్మీ సభ్యులు సంతాపం

విశాలాంధ్ర-పలాస: ఆయన ప్రకృతి ప్రేమికుడు. పర్యావరణ పరిరక్షణకు నడుం బిగించేవాడు. వందలాది మొక్కలు నాటిన గ్రీన్ ఆర్మీ సభ్యుడు. అతి చిన్న వయసు లోనే గుండెపోటుతో మృతి చెందాడు. పలాస మండలం లొద్దభద్ర గ్రామానికి చెందిన 45 ఏళ్ల శ్రీ వీరబ్రహ్మం స్వామి సంఘం పలాస నియోజకవర్గం అధ్యక్షులు కొత్తపల్లి పద్మనాభచారి(చిన్నచారి) శుక్రవారం గుండెపోటుతో మృతి చెందాడు. ప్రకృతిని తాను ప్రేమించినంతగా మరెవ్వరు ప్రేమించారేమో, పేదలకు సహాయం చేయటంలో అందరికన్నా తనదే పై చేయి, దైవ కార్యక్రమాలు చేయాలంటే అది చిన్నాచారి అనే విదంగా చేసే వారు. ఇలాంటి గొప్ప వ్యక్తిని కోల్పోయామని గ్రీన్ ఆర్మీ అధ్యక్షులు బోనెల గోపాల్, కార్యదర్శి బంధాపు తిరుమల పేర్కొన్నారు. చెన్నా చారి కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు.

మందసలో ఎక్స్ ప్రెస్ రైళ్లు నిలుపుదలకు కృషి చేయాలి

కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుకు వినతి

విశాలాంధ్ర-మందస: మందస రైల్వే స్టేషన్ అభివృద్ధికి దూరంగా...ప్రయాణికులకు సౌకర్యాలు కరువయ్యాయని రైల్వే స్టేషన్ అభివృద్ధికి కృషి చేయాలని హరిపురంకు చెందిన కొత్ర ఆనందరావు కొత్ర రామారావు బైరిశెట్టి గున్నయ్య ఎం.మహేష్ లు కోరారు. ఈ మేరకు శుక్రవారం శ్రీకాకుళం కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడును వారు కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మందస రైల్వే స్టేషన్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని ప్రయాణికులకు మౌలిక వసతులు కల్పించాలని వారు కోరారు. మందస రైల్వే స్టేషన్ లో సికింద్రాబాద్ వెళ్లే విశాఖ ,బెంగళూరు వెళ్లే ప్రశాంతి బరంపురం నుంచి విశాఖపట్నం వెళ్లే ఇంటర్ సిటీ, రైలు రూర్కెల రైలు గుణుపూర్ నుంచి కటక్ వెళ్లే ఎక్స్ ప్రెస్ రైలును ఇక్కడ నిలుపుదల చేసేందుకు కృషి చేయాలని వారు కోరారు.

పవర్ ప్లాంట్ నిర్మాణ ప్రతిపాదన వెంటనే ఆపాలి

పోరాట కమిటీ అధ్యక్షుడు సురేష్ దొర

విశాలాంధ్ర-సరుబుజ్జిలి: పవర్ ప్లాంట్ నిర్మాణ ప్రతిపాదన తక్షణమే ఆపాలంటూ శుక్రవారం సరుబుజ్జిలి మండల కేంద్రంలో పవర్ ప్లాంట్ వ్యతిరేక పోరాట కమిటీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి 22 తేదీన జరుగు బహిరంగ సభకు ప్రజలు పెద్ద ఎత్తున హాజరుకావాలని ప్రచార కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పోరాట కమిటీ అధ్యక్షులు సురేష్ దొర, కార్యదర్శి సింహాచలం, కోశాధికారి రవికాంత్ మాట్లాడుతూ ఈ పవర్ ప్లాంట్ వల్ల సరుబు జ్జిలి, బూర్జ మండలాల పరిధిలో రైతాంగం తీవ్రంగా నష్టపోతున్నారని తక్షణమే పవర్ ప్లాంట్ ప్రతిపా దన విరమించాలని డిమాండ్ చేశారు.

ఎంపీడీవో నీ కలిసిన బిజెపి నాయకులు

విశాలాంధ్ర-టెక్కలి: ఇటీవల టెక్కలి ఎంపీడీవో గా బాధ్యతలు స్వీకరించిన రేణుకను టెక్కలి బిజెపి నాయకులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ముందుగా దుస్సాలువతో సత్కరించి, పుష్ప గుచ్ఛం మరియు భగవత్ గీత పుస్తకాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కూటమి ప్రభుత్వంలో ప్రజలకు సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు అయ్యేలా కృషి చేయాలని కోరారు. మండలంలో అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు గురించి మాట్లాడారు. అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ ప్రజలు మరియు నాయకుల సహకారం అందిస్తే టెక్కలిని అభివృద్ధి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో టెక్కలి మండల అధ్యక్షులు మరియు మార్కెట్ కమిటీ డైరెక్టర్ జర్జాన రాంజీ, జిల్లా ఉపాధ్యక్షులు నడుపురి లక్ష్మీనారాయణ, యువ మోర్చా రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ ధూపాన రాజ కుమార్ రెడ్డి,జనరల్ సెక్రెటరీలు నేతింటి రాజారావు, శాసన పూరి శ్రీను, ఉపాధ్యక్షులు ఒడిస బాబురావు(ఆర్మీ),స్టేట్ కౌన్సిల్ మెంబర్ జన్ని పరమేశ్వరరావు, జిల్లా స్వచ్ఛభారత్ కన్వీనర్ లింగరాజ్, చింతాడ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

జీహెచ్ఎస్ లో స్వస్థ నారీ -సశక్తిపరివార్ కార్యక్రమం

విశాలాంధ్ర , హిరమండలం : శుక్రవారం హిర మండలం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హిర మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యా ధికారి డా. ఏ గౌతమి ఆయుర్వేదిక్ డాక్టర్ రాధిక ఆధ్వ ర్యంలో స్వస్థ్ నారీ సశక్తి పరివార్ కార్యక్రమం నిర్వహిం చడం జరిగింది. ఈ కార్యక్రమంలో గర్భిణీలకు, శిశువులకు,ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరం అగు వైద్య సలహాలు సూచనలు ఇస్తూ మందులు అందచేశారు. ఎన్ సి డి సీడ్ వ్యాధులు గురించి అవగాహన, వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత గురించి, గర్భిణీలకు బాలింతలకు తల్లిపాల ఆవశ్యకత, వ్యాధినిరోధక టీకాలు ఆవశ్యకత గురించి, తెలియచేస్తు, మహిళలు ఆరోగ్యంగా ఉంటే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందని వారికీ వైద్యాధికారి డా. గౌతమి తెలియచేసారు. ఈ కార్యక్రమంలో వైద్యధికారులు, పి హెచ్ ఎన్. ఆదిలక్ష్మి,హెచ్ వి రోజారమణి, ఎంఎల్ హెచ్ పీ -దేవిక, ఆరోగ్య సహాయకులు జి రామారావు, ఎల్ దమయంతి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉచిత గాలికుంటు వ్యాధి నివారణా టీకాలు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: శుక్రవారం పశువైద్యాధికారి డా.లఖినేని కిరణ్ కుమార్, తిలారు డా.మెండ ప్రజ్ఞ చైతన్య ఆధ్వర్యంలో పాకివలస, మెండపేట, పొన్నానపేట, సాలిపేట, మామిడివానిపేట, గురు వెల్లిపేట, కిస్టుపురం, తర్లిపేట, కొత్తపల్లి మొదలగు గ్రామాల నందు శ్రీనుగారు, లక్ష్మీ నరసమ్మ, సత్యం, రమణ మూర్తి , బాలమ్మ, లక్ష్మణ మొదలగు పశుసంవర్ధక శాఖ సిబ్బందితో ఉచితంగా 612 పశువులలో టీకాలు వేయడం జరిగినది. 4 మాసాలు పైబడిన వయసు గల దూడలు నుండి అన్నింటికి వేసుకో వచ్చు కానీ మూడు మాసాలు లోపల దూడలకి , అనారోగ్య పశువులకు, చివరి మూడు మాసాల చూడి తోనున్న పశువులకు వేయకూడదు. ఈ టీకాలు వేసాక ఒకటి రెండు రోజులు వరకు జ్వరం ఉండవచ్చు, పాలు తగ్గవచ్చు, వాపు రావచ్చు, కాలు కుంటవచ్చు. పశువైద్య సిబ్బంది అప్రమత్తమై టీకాలు వేస్తున్నా రు.. కావున పాడి రైతులు వినియోగించుకోగలరని మనవి.

కార్గిల్ పార్క్‌ను సుందరీకరిస్తాం

కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: నగరంలోని ఎపిహెచ్‌బీ కాలనీ కార్గిల్ పార్క్ ను శుక్రవారం నాడు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు పరిశీలించారు. జెడ్పి సమావేశ మందిరంలో స్వాభిమాన్ (గ్రీవెన్స్) కార్యక్రమం నుండి నేరుగా పార్క్ ను సందర్శించిన మంత్రి.. క్షేత్ర స్థాయి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానికులు అక్కడి ఇబ్బందులను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. పార్క్ నిర్వహణ సక్రమంగా లేదని, పార్క్ లో ఏర్పాటు చేసిన చిల్డ్రన్ పార్క్ రీడింగ్ రూమ్, వాకింగ్ ట్రాక్ పూర్తిగా నిరుపయోగంగా మారాయని, డ్రైనేజి వ్యవస్థ సరిగ్గా లేకపోవడంతో పార్క్ లో నీరు నిలిచి ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. కనీసం చిన్నారులు ఆడుకోవడానికి కూడా అనువుగా లేదని, వర్షాకాలంలో ఇబ్బందులు మరింత రెట్టింపు అవుతాయని అక్కడి పరిస్థితులను మంత్రికి వివరించారు. స్థానికుల వాదనను విన్న మంత్రి.. పార్క్ సుందరీకరణకు హామీ ఇచ్చారు. అక్కడే ఉన్న కలెక్టర్, జాయింట్ కలెక్టర్ తో మాట్లాడి అభివృద్ధి చెయ్యాలని కోరారు. సుడా నుండి నిధులు తీసుకుని బ్యూటిఫికేషన్, చిల్డ్రన్ పార్క్, రీడింగ్ రూమ్, కార్గిల్ థీమ్ తో, జవాన్ బొమ్మలతో కూడిన విగ్రహాలను నెలకొల్పాలని ఆదేశించారు. పదిహేను రోజుల్లోగా ఈ సుందరీకరణకు సంబంధించి డిజైన్లు పూర్తి చెయ్యాలని కోరారు. ఈలోగా డ్రైనేజి సమస్యలు, పార్క్ లో నీరు నిలుస్తున్న చోట మట్టిని నింపే కార్యక్రమాలు చెయ్యాలని ఆదేశించారు. కేంద్ర మంత్రి సూచనలను నమోదు చేసుకున్న మున్సిపల్, హార్టికల్చర్, సుడా అధికారులు అందుకు తగిన చర్యలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, సంయుక్త కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, ట్రైనీ కలెక్టర్ పృథ్వీ రాజ్ కుమార్, తెలుగుదేశం పార్టీ నాయకులు అరవల రవీంద్ర, కొర్ను నాగార్జున ప్రతాప్, దుంగ భాస్కర్, బస్వా నానీ తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ మున్సిపల్ హైస్కూల్‌ను దత్తత తీసుకున్న కేంద్ర మంత్రి

విద్యార్థులతో ముఖాముఖి అయిన కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు

విశాలాంధ్ర-శ్రీకాకుళం: శ్రీకాకుళం నగరంలోని ఎన్టీఆర్ మున్సిపల్ హైస్కూల్ ను కేంద్ర పౌర విమానయాన శాఖామంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు శుక్రవారం సందర్శించారు. వాస్తవానికి పాఠశాల పరిధిలో ఎంపీ లాడ్స్ నిధులతో నిర్మాణ దశలో ఉన్న తిలక్ హాల్ పనులను ఆయన పరిశీలించారు. ఎంపీ లాడ్స్ నుండి యాభై లక్షలకు నిధుల కేటాయింపుతో ఈ ఆడిటోరియం నిర్మాణం చేస్తున్నారు. మిగిలిన అవసరమైన నిధులను కూడా సమకూర్చుకుని త్వరలోనే దానిని ప్రారంభిస్తామని రామ్మోహన్ నాయుడు ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన రామ్మోహన్ నాయుడు.. విద్యార్థులతో ముఖాముఖి అయ్యారు. వారి సమస్యలు ఏమిటి ఉన్నాయో వారినే అడిగి తెలుసుకున్నారు. తర్వాత వాటి పరిష్కారానికి స్థానిక అధికారులకు ఆదేశాలు అందించారు. విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో విద్యా వ్యవస్థ మరింత ఉన్నతంగా నడుస్తోందని, యూనిఫామ్, బ్యాగ్, మధ్యాహ్న భోజన పథకం, భవనాలు.. ఇలా అన్నింటిలో నారా లోకేష్ మార్క్ చూపిస్తున్నారని కితాబిచ్చారు. ఓ వైపు విద్యార్థులతో మాట్లాడుతున్న సందర్భంలోనే.. సుదీర్ఘమైన పాఠశాల చరిత్రను తెలుసుకున్న కేంద్ర మంత్రి.. తాను ఈ పాఠశాలను దత్తత తీసుకుంటున్నట్టు ప్రకటించడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. టాయిలెట్స్, సైన్స్ ల్యాబ్, గ్రౌండ్ తదితర సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థులతో కలసి కూర్చుని వారి పుస్తకాలను పరిశీలించారు. అద్భుతమైన ఫలితాలు కనబరుస్తున్న విద్యార్థులను అభినందించారు. ఎన్టీఆర్ మున్సిపల్ స్కూల్‌లో చదివిన వారు దేశ, విదేశాల్లో ప్రస్తుతం ఉన్నారని, అంతటి ఘన చరిత్ర ఉన్న పాఠశాల అభివృద్ధి కోసం తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇక్కడి విద్యార్థులు పాఠశాల చరిత్రను తిరగరాసే రీతిలో ఉత్తమ ఫలితాలు కనబరచాలని పిలుపునిచ్చారు. స్వచ్ఛంద్ర ఉద్యమ స్ఫూర్తితో ప్లాస్టిక్ ఫ్రీ స్కూల్స్ కోసం అందరూ సహకరించాలని కోరారు. దానికి సంబంధించిన గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, సంయుక్త కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

ఉత్సాహంగా సత్తాచాటుతున్న క్రీడాకారులు

విశాలాంధ్ర-టెక్కలి: డివిజనల్ స్థాయి స్కూల్ గేమ్స్ లో క్రీడాకారులు ఉత్సాహంగా సత్తా చాటుతున్నారు. మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణంలో శుక్రవారం స్కూల్ గేమ్స్ అండర్ 14 అండర్ 17 విభాగాలలో బాల బాలికలకు అథ్లెటిక్స్ ఎంపికలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ టి గోవిందమ్మ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ డివిజన్ స్థాయిలో మంచే ప్రతిభ కనబరిచి జిల్లా రాష్ట్రస్థాయిలో టెక్కలికి మంచి పేరు తేవాలని అన్నారు. కొన్ని రోజుల నుండి గ్రామస్థాయి నుండి మండల స్థాయి స్థాయిలో క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను కనబరుస్తూ సత్తా చాటుకుంటున్నారని అన్నారు. అనంతరం డివిజన్ ఇంచార్జ్ బాడాన నారాయణరావు మాట్లాడుతూ ఈ అథ్లెటిక్స్ ఎంపికలలో 58 పాఠశాలల నుండి సుమారుగా 428 మంది క్రీడాకారులు పాల్గొన్నట్లు తెలిపారు. రన్నర్స్ (100,200, 400, 600,800,1500,3000) త్రోస్(షార్ట్ పుట్, డిస్క్ త్రో, జావలెంత్రో) జంప్స్ (లాంగ్ జంప్, హై జంప్, త్రిబుల్ జంప్) మూ డు విభాగాలలో ప్రధమ ద్వితీయ తృతీయ స్థానాలలో ఎంపిక చేసి నట్లు తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు జిల్లా స్థాయిలో పాల్గొం టారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యాయామ ఉపా ధ్యాయ సంఘం ప్రతినిధి వై శేఖర్ బాబు, టెక్కలి జోన్ అధ్యక్షులు ఎస్ కృష్ణారావు, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం ఉపాధ్యక్షులు ఎం జనార్ధనరావు, పాతపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ జెకృష్ణ, వ్యా యామ ఉపాధ్యాయులు వివిధ పాఠశాలల క్రీడాకారులు పాల్గొన్నారు.

సమస్యల సాధనకై అక్టోబర్ 7చలో విజయవాడకు తరలిరండి

ఫ్యాప్టో డెప్యూటీ సెక్రటరీ జనరల్ ఎస్వీ రమణమూర్తి

విశాలాంధ్ర-లావేరు: పాఠాలు చెప్పేందుకు అవకాశం ఇవ్వండి బోధనేతర పనులనుండి విముక్తి కలిగించండి.ఉద్యోగి ఉమ్మడి సర్వీసు రూల్స్ సాధన,12వ పిఆర్సీ, మధ్యంతర భృతి, కారుణ్య నియామకాలు, సిపిఎస్ రద్దు,మెమో 57 అమలు, పెండింగ్ బకాయిలు, తదితర డిమాండ్ల సాధనకై అక్టోబర్ 7న విజయవాడ ధర్నా చౌక్ నందు రాష్ట్ర స్థాయి ధర్నాలో మన జిల్లా నుండి పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు పాల్గొని చలో విజయవాడను విజయవంతం చేయాలని శ్రీకాకుళం ఫ్యాప్టో డెప్యూటీ సెక్రటరీ జనరల్ ఎస్వీ రమణమూర్తి పిలుపునిచ్చారు. లావేరు మండలంలో బెజ్జిపురం, లావేరు, వెంకటాపురం, మెట్టవలస బుడతవలస, గుమడాం, అప్పాపురం, బొంతువలస పాఠశాలలను శుక్రవారం సందర్శించి విద్యారంగ, ఉపాధ్యాయుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లావేరు నందు ఉపాధ్యాయులతో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ఏకీకృత సర్వీసు రూల్స్ సమస్యను పరిష్కరించాలని, కారుణ్య నియామకాలు చేపట్టాలని, పాతపింఛను విధానం అమలు చేయాలని మెమో57 అమలు చేయాలని , ఉపాధ్యాయులకు బోధనేతర పనులనుండి విముక్తి కలిగించాలని, విద్యాశక్తి కార్యక్రమం అమల్లో బలవంతం ఉండరాదని అసెస్మెంట్ పుస్తకాలు భారంపై సమీక్షించాలన్నారు. 12వ వేతన సవరణ మధ్యంతర భృతి మొదలైన 20 డిమాండ్ల సాధనకై రాష్ట్ర ఫ్యాప్టో తలపెట్టిన అక్టోబర్7 ధర్నాలో పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు పాల్గొని ఉపాధ్యాయ ఉద్యమ తీవ్రతను ప్రభుత్వానికి తెలియజేయాలని పిలుపునిచ్చారు.సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రమణ, జిల్లా కార్యదర్శి కూన శ్రీనివాసరావు మండల నాయుకులు యన్ లక్ష్మణరావు, ప్రధానోపాధ్యాయులు ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పొలాకి పంచాయితీ చెత్తను వేసేందుకు స్థలము పరిశీలన

విశాలాంధ్ర-పోలాకి: పోలాకి మేజర్ పంచాయతీ లో పేరుకుపోయిన చెత్తను వేసేందుకు స్థలము లేకపోవాటం తో పోలాకి పంచాయతీ వెదుళ్లవలస గ్రామ పరిధిలో మహేదేబంధ ప్రాంతంలో ఈవో పి ఆర్ డి పద్మావతి పంచాయతీ సెక్రెటరీ చంద్రావు వీఆర్వో రాంబాబు చెత్తను వేసేందుకు స్థలంను శుక్రవారం పరిశీలించారు. ఈ మేరకు పోలాకి పంచాయతీ ప్రతినిధి మజ్జి లక్ష్మీనారాయణ విలేకరులతో మాట్లాడుతూ గత నాలుగేళ్లుగా రెవిన్యూ యంత్రాంగానికి పలుమార్లు చెత్తను వేసేందుకు ప్రభుత్వము నుండి 10 సెంట్లు స్థలము ఇప్పించమని సమస్యలు చెప్పి వేడుకున్నప్పటికీ పట్టించుకోకపోవడం దౌర్భాగ్యమని అన్నారు. నేటికీ చెత్త వేసేందుకు స్థలం నిర్ధారించలేదని ఆయన ఆవేదనను తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ పోలాకి పంచాయతీ పరిధిలో వెదుల్లవలస, గంట పేట, కొత్తపేట, ఇందిరానగర్, నరసాపురం తదితర గ్రామాల్లో సేకరించిన తడి చెత్త పొడి చెత్త ను వేరు చేసినప్పటికీ ప్లాస్టిక్ వేస్టేజ్ చెత్త ఎక్కువ కావడంతో స్థలము అత్యవసరమని తెలిపారు.

రైలు కిందపడి గుర్తు తెలియని వ్యక్తి మృతి

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: హరిచంద్రపురం రైల్వే స్టేషన్ నందు గుర్తుతెలియని మగ వ్యక్తి రైలు ప్రమాదంలో మృతి చెందాడు. అతను వయసు సుమారుగా 50 సంవత్సరాలు ఉంటుంది. అతని ఎడమ కాలు పాదం కి బ్యాండేజ్ కట్టు ఉంది. చేతి కర్ర, మెడలో తాయత్తు ఉన్నాయి. తెలుపు మరియు నీలం కలర్ గడులు కలిగిన తవ్వాలు మరియు నలుపు తెలుపు గీతలు కలిగిన నీలం రంగు కలిగి లుంగీ, తెలుపు రంగు బాడీ ధరించి ఉన్నాడు ఎవరైనా గుర్తించినట్లయితే పలాస జి. ఆర్. పి. ఎం. సోమేశ్వరరావు, హెచ్. సి. 94922 50069 నెంబర్ కు సంప్రదించాలని సూచించారు.

వరి లో చీడపీడల నివారణ పై రైతులకు సూచనలు

విశాలాంధ్ర-ఆమదాలవలస: ఆమదాలవలస మండలము, నిమ్మ తోర్లాడ గ్రామం లో ప్రధాన మంత్రి రాష్ట్రీయ కృషి వికాస్ యోజన పథకం లో భాగంగా జిల్లా వనరుల కేంద్రం, శ్రీకాకుళం వారు ఖరీఫ్ 2025 సీజన్‌లో వరి పంటలో చీడపీడల పరిశీలనకు క్షేత్ర సందర్శన చేసి, నివారణ మార్గాలను శుక్రవారం రైతులకు తెలియజేశారు. వరి పంటలో వచ్చే వివిధ రకాలైన తెగుళ్ల రైతులు పాటించవలసిన యాజమాన్య పద్ధతులు పై జిల్లా వనరుల కేంద్రం శ్రీకాకుళం వ్యవసాయ అధికారి వై సురేష్ వివరించారు. ఈ కార్యక్రమం లో జిల్లా వనరుల కేంద్రం, సిబ్బంది, మండల వ్యవసాయాధికారి యం. మోహన రావు, వి ఏఏ రైతులు, గ్రామస్తులు సచివాలయ వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలను మాజీ మంత్రి శివాజీ పరామర్శ

విశాలాంధ్ర -మందస: పలాస నియోజకవర్గం మందస మండలంలోని చికిడిగాం, కురడాలు, బాలిగాం, మొగిలిపాడు, లింబుగాం గ్రామాలలో ఇటీవల మరణించిన వారి కుటుంబాలను శుక్రవారం మాజీ మంత్రి గౌతు శ్యామ్ సుందర్ శివాజీ పరామర్శించారు. ఈయన వెంట మండల నాయకులు ఉన్నారు.

సంపద తయారీ కేంద్రం ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-హిరమండలం: శుక్రవారం హిర మండలం మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలో గల చెత్త నుండి సంపద తయారీ కేంద్రం ను టెక్కలి డివిజనల్ పంచాయతీ అభివృద్ధి అధికారి అలివేలు మంగమ్మ ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామ పంచాయతీ లో ఉన్న ప్రతీ ఇంట డోర్ టూ డోర్ పంచాయతీ సిబ్బంది వెళ్లి తడి పొడి చెత్త ను వేరు వేరు గా కలెక్ట్ చేయాలని సచివాలయ సిబ్బంది ఆన్‌లైన్ హాజరు ఉదయం 10 30 గంటలలోపలే వెయ్యాలని ఉదయం 10:40 గంటల తరువాత వరుసగా 3 రోజులు వేస్తే లేటు హాజరు గా పరిగణలోకి తీసుకొని ఆబ్సెంట్ వేసి జీతం కట్ చేయాలని ఈఓ ను ఆమె ఆదేశించారు. ఎంపీడీఓ ఆర్ కాళీ ప్రసాద్ రావు, ఈఓ మూల భాస్కర్ రావు, జూనియర్ సహాయకులు డి వర కార్తీక్, శానిటేషన్ సిబ్బంది ఉన్నారు.

అగ్ని ప్రమాదంలో ఇల్లు దగ్ధం

విశాలాంధ్ర-సోంపేట: ఈ మండలం బారువ గ్రామం కుమ్మరివీధిలో తెప్పల ముకుందరావుకు చెందిన ఇంటిలో మధ్యాహ్న సమయంలో ఆకస్మాత్తుగా అగ్నిప్ర మాదం సంభవించింది. పొగలు, మంటలు వ్యాపించడంతో భయాందోళనకు గురైన కుటుంబీకులు బయటకు పరుగులు తీశారు. ప్రమాదం జరిగిన వెంటనే సోంపేట అగ్నిమాపక అధికారులకు సమాచారం ఇవ్వడంతో వారు సకాలంలో చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వలన అగ్నిప్ర మాదం జరిగి ఉండవచ్చని అధికారులు పేర్కొంటు న్నారు. ఈ ప్రమాదంలో ఇంటిలో గల డాక్యుమెంట్లు, ఫర్నీచర్, నగ దు, బట్టలు, ఆహార ధాన్యాలు, మొదలైన వస్తువులు కాలి బూడిద య్యాయి. అగ్నిమాపక అధికారి సూర్యారావు ఆధ్వర్యంలో మంటలను అదుపులోకి తీసుకు వచ్చారు. ఈ ప్రమాదంలో సుమారు నాలు గున్నర లక్షల నష్టం జరిగినట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. బాధితులు తీవ్ర నష్టానికి గురై బోరున విలపించారు. అగ్నిమాపక సిబ్బంది రామభద్రరావు, విజయ్‌కుమార్, రమణ, నరేష్, ఈశ్వరరావుతో పాటు వీఆర్వో భగీరధి పాల్గొన్నారు.

స్కూల్ పరిసరాల్లోనేచెత్త కుప్పల నిల్వలు

- దుకాణాలలో, ఇళ్లల్లో వాడిన వ్యర్థాలు పారబోత
- చెత్త కుప్పలను పరిశుభ్రం చేసి విద్యార్థుల ఆరోగ్యాలు కాపాడాలంటున్న తల్లిదండ్రులు

విశాలాంధ్ర-టెక్కలి: మండలంలోని స్థానిక శ్రీనివాస్ నగర్ సమీపంలో ఉన్న బ్రిలియంట్ స్కూల్ పరిసరాలలో చెత్తకుప్పలు పేరుకుపోవడం తీవ్ర సమ స్యగా మారుతుందని విద్యార్థులు తల్లిదండ్రులు అంటున్నారు. ఆ ప్రక్కనే ఉన్న దుకాణాలలో, స్థానిక ఇళ్లలో నుండి వాడిన వ్యర్థాలను ఖాళీ స్థలంలో ఉన్న రహదారికి పక్కనే పారబోస్తున్నారు. దీంతో ఆ చెత్త కుప్పలుగా మారి ఆ వ్యర్థ పదార్థాలలో కుక్కలు పందులు సంచరిస్తూ ఉండడంతో ఆ ప్రదేశ మంతా దుర్వాసన వెదజల్లుతుందని, దీనివలన స్కూల్లో ఉన్న విద్యార్థులు అవస్థలు పడుతూ అనారోగ్యానికి గురవుతున్నారని తల్లిదండ్రులు వాపోతున్నారు. స్కూల్ ఇరువైపులా మటన్ దుకాణాలు, చికెన్ దుకాణాలు ఉండటంతో ఆ జీవాలను కోసే సమయంలో కూడా విద్యార్థులు భయాందోళనలకు గురవుతున్నారని, దీనిపై పంచాయతీ అధికారులు, ఉన్నత అధికారులు స్పందించి స్కూల్ పరిసరాలలో ఉన్న చెత్త కుప్పలను పరిశుభ్రం చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుకుంటున్నారు.

బీల ఉద్యమ నేత మృతికి సంతాపం

విశాలాంధ్ర-సోంపేట: సోంపేట ప్రాంతంలో చిత్తడి నేలలతో కూడిన విశాలమైన బీల ప్రాంతంలో థర్మల్ విద్యుత్ కర్మాగారం ఏర్పాటును వ్యతిరేకిస్తూ కొనసాగిన పర్యావరణ పరిరక్షణ ఉద్యమంలో కీలక బాధ్యతలు నిర్వహించిన బారువ కొత్తూరుకు చెందిన అర్లి వాసమ్మ కొద్ది రోజులు క్రితం అనారోగ్యంతో మృతి చెందింది. ఆ కుటుంబానికి రాష్ట్ర బీసీ సంఘాల కార్యదర్శి బీన ఢిల్లీరావు శుక్రవారం వాసమ్మ కుటుంబీకులను కలిసి వారిని పరామర్శించి తన సంతాపాన్ని తెలిపారు. బీల ఉద్యమంలో వాసమ్మ చురుకైన పాత్ర పోషించిందని అన్నారు. మత్స్యకార మహిళలను ఉద్యమంలో ఏకతాటిపైకి తీసుకు రావడంలో వాసమ్మ కృషిని గుర్తు చేసుకున్నారు. ఆమె ఆత్మకు సద్గతలు చేకూరాలని కోరారు.

కొత్తూరు ఎంపీపీ పీఠంపై కూర్చొనే మగధీరుడేవరో..?

గత ఐదు ఎన్నిక్షల్లో ఎంపీపీ గా మహిళాలే పాలించారు..

ఈ సారి మగవారికి (జనరల్) ఛాన్స్

విశాలాంధ్ర కొత్తూరు. సమితిల పాలన పోయి 1986లో మండల ప్రజాపరిషత్‌ల పరిపాలన వచ్చింది తొలి సారిగా 1987 లో మండలప్రజా పరిషత్ లకు నేరుగా ఎన్నికలు జరిగాయి ఆ పోటీల్లో కొత్తూరు కు చెందిన గోగుల చెల్లమ్ నాయుడు తొలి ఎంపీపీ గా అధికార పీఠం ఎక్కేరు కాగా అదేమిటో విచిత్రం గాని ఆతరువాత 1995.(ఎంపీపీ గా తిమరా ప్రేమిలా) 2001.(ఎంపీపీ గా కానీ భారతి) 2006.(ఎంపీపీ గా ఆతముడి విజయశ్రీ)2013 ఎంపీపీగా ఆరిక రాజేశ్వరి) .2021 (ఎంపీపీ గా సవర సావిత్రి) లో మొత్తం ఎంపీపీ ఎన్నికలు 5సార్లు జరగగా వరుసగా మహిళాలే ఎంపీపీలుగా ఎన్నికై అధి కారంలో సాగేరు మహిళా రిజర్వేషన్ల వలన గత ముప్పై ఏళ్ళుగా తాము ఎంపీపీలు కావా లను కున్న మగవారి 'కల'లు ఫలించలేదు ఈ సారి రాబోయే ఎంపీపీ ఎన్నికల్లో కొత్తూరు ఎంపీపీ పదవి జనరల్ సీటు కావొచ్చు,? ఈ లెక్కలు వేసుకొని మండలంలో పాలన పరంగా పెద్ద పదవిగా ఉన్న ఎం పీపీ కా వాలి అన్న కాంక్ష పెద్ద నాయుకుల్లో ఉంది అయితే నిబంధనలు ప్రకారం ఎంపీపీ కావాలంటే ముందు గా ఏదైనా ప్రదేశకం నుండి ఎంపీటీసీ కావాలి ముఖ్యంగా అధికార టీడీపీలో ఎంపీపీ పీ ఠం పై గురి గతంలో. ప్రస్తుతం వైస్ ఎంపీపీలు గా పనిచేసిన నేతల్లో ఉంది.

స్వయం సహాయక సంఘ సభ్యురాలు అక్షరాస్యురాలిగా ఉండాలి

మున్సిపల్ కమీషనర్ నడిపేన రామారావు

విశాలాంధ్ర-పలాస: పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో గల ప్రతి స్వయం సహాయక సంఘాల సభ్యురాలు అక్షరాస్యులుగా ఉండాలని మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు అన్నారు. జిల్లా వయోజన విద్యాశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం పలాస-కాశీబుగ్గ మున్సిపల్ కార్యాలయంలో పొదుపు సంఘాలలో గల మహిళా నిరక్షరాస్యులను గుర్తించి వారిని అక్షరాస్యులుగా మార్చే విధంగా పొదుపు సంఘాల ఆర్పీలు మరియు వాలంటరీ టీచర్ల కు శిక్షణా కార్యక్రమాన్ని కమిషనర్ రామారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలాస కాశీబుగ్గ పరిధిలో సుమారు 5,000 మంది నిరక్షరాస్యులను గుర్తించామని వారిని అక్షరాస్యులుగా చేసే కార్యక్రమంను రూపకల్పన చేసామన్నారు. 10

మందితో కలిసి ఒక గ్రూపు ను ఏర్పాటు చేసి వారితో ప్రతి రోజు సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు శిక్షణను నిర్వహించి ఈ కార్యక్రమాన్ని జియో టాగింగ్ చేయవలసి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ పి లకు, వాలంటరీ టీచర్లకు శిక్షణ ఇచ్చేందుకు గాను ప్రభుత్వ ఉపాధ్యాయులను ఇద్దరిని నియమించి వారికి కూడా శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నిరక్ష రాస్యులను బోధించడానికి అనువుగా 6 రకాల పుస్తకాలను ప్రభుత్వం సరఫరా చేయడం జరిగిందని తెలిపారు. ఈ వాలంటరీ టీచర్లకు శిక్షణా కార్యక్రమంకు గాను స్థానిక సాయి కోలని ప్రభుత్వ పాఠశాల నుండి ఇద్దరు ఉపాధ్యాయులను ప్రభుత్వం నియమించిందని, అలాగే సమాజంలోని అందరికీ జీవితాంతం నేర్చుకోవడానికి అవగాహనకై మహిళా సంఘంలో నిరక్షరాస్యులుగా ఉన్న మహిళలను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు రోజుకు రెండు గంటల పాటు వంద రోజులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని కమిషనర్ నడిపేన రామారావు తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమంలో మెప్మా సిబ్బంది, ఆర్పీలు, సి ఎల్ ఆర్ పి లు మరియు వాలంటరీ టీచర్లు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని పరిరక్షించాలి

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటలక్ష్మి

విశాలాంధ్ర-పలాస: ప్రతి ఒక్కరూ పర్యావ రణాన్ని పరిరక్షించాలని పలాస ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె వెంకటలక్ష్మి అన్నారు. శుక్రవారం డిగ్రీ కళాశాలలో నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్రస్వర్ణాంధ్ర కార్యక్ర మంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల ద్వారా ఉద్యా నవన మొక్కల ప్రదర్శన మరియు ఎరువుల తయారీపై అవగాహన కల్పించారు. విద్యార్థులకు ఉద్యానవన మొక్కల విశిష్టతను వాటి పెంపకాన్ని ప్రోత్సహించడం లక్ష్యంగా ప్రత్యేక కార్యక్రమం ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పి. మధు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు వివిధ రకాల ఉద్యానవన మొక్కలను సేకరించి, వాటిని కళాశాల ఆవరణలో ప్రదర్శించారు. మొక్కల పెంపకం, వాటి లాభాలు, పర్యావరణంపై వాటి ప్రభావం వంటి విషయాలపై విద్యార్థులకు అవగాహన కలిగించారు. ఇళ్లలోని వ్యర్థ పదా ర్థాలతో ఎరువులు ఎలా తయారు చేయాలో విద్యార్థులకు కళాశాల ప్రాంగణంలో ప్రత్యక్షంగా చూపించారు. స్వయంగా ఎరువులను తయారు చేసి, కళాశాల ఆవరణంలోని మొక్కలకు దాన్ని ఉపయోగించారు. అలాగే, పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరి పాత్రను వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎల్ గణపతి, ఐక్యూఏసి కోఆర్డినేటర్ పి వెంకటరమణ, సైన్స్ విభాగ అధ్యక్షులు ఎన్ శ్రీనివాస్ పట్నాయక్ , లైబ్రేరియన్ బి నరసింహులు అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

తూ తూ మంత్రపు పరిశీలనలు..!

- పక్కదారి పడుతున్న ఎరువులు
- పట్టించుకోని అధికారులు
- అధిక ధరలకమ్మేందుకే కృత్రిమ కొరత

మురళీకృష్ణ ఫైల్ ఫోటో:

జిల్లా కలెక్టర్ పరిశీలిస్తున్న ఎరువుల దుకాణం. ఫైల్ ఫోటో

విశాలాంధ్ర-ఆమదాలవలస: ఖరీఫ్ సాగుతో బిజీగా ఉండాల్సిన రైతులు ఎరువులు షాపు ల వద్ద క్యూలు కడుతున్నారు. గతంలో పశువుల పెంట గత్తం వినియోగించుకొని కేవలం క్రిమిసంహారక మందుల కోసం మాత్రమే ఎరువుల దుకాణాల వద్ద రైతులు కనిపించే వారు. సాంకేతిక పరిజ్ఞానం విస్తరించిన కారణంగాయూరియా కోసం దేవులాట ప్రారంభమైంది. ఖరీఫ్ సాగుతో బిజీగా ఉండే రైతు ఎరువు కోసం రోడ్డున పడడం ఈ ఏడాదే మొదటి సారిగా చూ స్తున్న. మండలంలో భూమి విస్తీర్ణానికి సరిపడా ఎరు వులు మార్కెట్ నుండి, రైతు సేవా కేంద్రాల నుంచి విడుదలైనప్పటికీ కృత్రిమ కొరత సృష్టించి అధిక ధరలకు విక్రయించు కుంటున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. జిల్లా అధికారులు కొన్ని షాపులను మాత్రమే పరిశీలించి కనీస చర్యలు కూడా తీసుకోకుండా వెనుతిరగడం వెనుక ఆధ్వర్యంలో ఏమిటని రైతులు చర్చించుకుంటున్నారు. మండలంలో 13500 ఎక రాలు వరి సాగు భూమి ఉన్నప్పటికీ ఒక్కో ఎకరానికి 75 కేజీ లు వంతున మూడు విడతలుగా వేసేందుకు సరిపడా ఎరువు లు గ్రామీణ ఆర్ఎస్కే లకు అందించినట్లు అధికారులు వల్ల వేస్తున్నారు. ఆ ఎరువు ఏ ప్రాంతానికి వెళ్ళిందో ఆ రైతు వేసిన తంబు వివరాలను బట్టి తెలుసుకోవలసిన అధికారులు అటు వైపు చూసేందుకు అధికారం అడ్డకట్ట వేస్తున్నట్లు తెలుస్తోంది.

పక్కదారి పడుతున్న ఎరువులు...

ప్రభుత్వాల ద్వారా జిల్లాకు అక్కడ నుంచి మండలాలకు వచ్చే ఎరువులు 50 శాతం మార్క్ ఫెడ్ ద్వారా, 50 శాతం ప్రైవేట్ వ్యాపారుల ద్వారా ఎరువులు అందించేవారు. ప్రస్తు తం మార్కెట్ ద్వారా గాని ప్రైవేట్ వ్యాపారుల ద్వారా గాని ఎరువులు రైతులకు కాకుండా స్థానిక నాయకులకు వారి ద్వా రా చీటీ ఉన్న వారి అనుయాయులు కు మాత్రమే దక్కుతు న్నయి అన్న విమర్శలు గ్రామస్థాయిలో వినిపిస్తున్నాయి. అంతేకాకుండా పక్క గ్రామాలకు, మండలాలకు ఎరువులు తరలిపోతుండడం స్థానిక రైతాంగానికి అందకపోవటం తీవ్ర దుమారాన్ని లేపుతుంది. కృత్రిమ కొరత సృష్టించి అధిక ధరలకు విక్రయిం చుకునేందుకు కొందరు మాఫియా వర్గీయులు చేస్తున్న ఎరువుల కొరత అని ఇదో రాజకీయ క్రీడా అని స్థానిక రైతులు ఆవేదన చెందుతున్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభం నుంచి ఎరువులు కొరత వెంటాడుతుంది. సమస్యకు కారణా లు మీరంటే మీరే అని కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాలు తప్పించు కుంటున్నారు. అయినప్పటికీ రైతు మాత్రం ఎరువులు దొరక్క కార్యాలయాలు చుట్టూ కాళ్లు అరిగేలా తిరుగుతున్నారు. వారి కళ్ళముందే ఎరువులు పక్కదారి పడుతుండడం చూసి బోరును విలపిస్తున్నారు.

పట్టించుకోని అధికారులు...

అవసరాన్ని బట్టి ఎరువులు సరఫరా చేయవలసిన అధికారు లు కనీస చర్యలు చేపట్టడం లేదని అందుకే ఎరువులు కొరత తయారు చేసిందని తెలుస్తుంది. జిల్లా కలెక్టర్, జాయింట్ కలె క్టర్, ఆర్డిఓ, తూనికలు కొలతల అధికారులు పలుమార్లు ఎరు వుల దుకాణం పై పరిశీలన చేసినప్పటికీ కనీస చర్యలు కరు వయ్యాయి. దీంతో వ్యాపారులు పేట్రేగిపోతున్నారు. ఒక దశ లో కిసాన్ బెస్ట్ ఛాయిస్ ఎరువుల దుకాణంలో ఆర్డీవో పరిశీ లనలో ఏ ఒక్క రికార్డు చూపించనప్పటికీ మొదటి తప్పుగా విడిచిపెడు తున్నాను అని చెప్పడం వెనుక ఆంతర్యం ఏమిట ని రైతులు ప్రశ్నిస్తున్నారు. అంటే అక్రమ వ్యాపారులపై అధి కారులు తీసుకు న్న చర్యలు ఏమిటో అవగతం అవుతు న్నాయి. తూనికులు కొలతలు అధికారులు కొన్ని ఎరువుల బస్తాలను తూనికలు వేసి ఒక 200 గ్రాములు తక్కువ వచ్చిం దని వేరే ప్రైవేటు దుకాణం పై కేసు నమోదు చేసి కంప్యూటర్ కాటాన్ని సీజ్ చేసిన ఉదంతం ఆముదాలవలస లో ఉంది. ఏ ఒక్క రికార్డు లేకుండా అధిక ధరలకు విక్రయిస్తూ తప్పించుకు తిరిగే కిసాన్ బెస్ట్ ఛాయిస్ దుకాణంపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు ఉన్నతాధికారులకే తెలియాలి. కొన్ని సంద ర్భాల్లో రైతు లు వద్ద దుకాణ యజమాని మాటలు వింటే ఆశ్చర్యం కలుగు తుంది. స్థానిక వ్యవసాయ అధికారి మాత్రం నోటీసులు ఇస్తా మండి వారిచ్చే సమాధానంతో చర్యలు తీసు కుంటామని తేల్చేస్తున్నారు.

అధిక ధరలకు అమ్మేందుకే...

ఎరువుల కృత్రిమ కొరత సృష్టించి బ్లాక్ మార్కెట్ ద్వారా అధి క ధరలకు విక్రయించడమే లక్ష్యంగా కనిపిస్తుంది. ప్రైవేటు వ్యాపారులతో మండల వ్యవసాయ అధికారి ఇచ్చిన చీటీ తో వెళ్లినప్పటికీ ప్రభుత్వ నిర్దేశించిన ధర కంటే అధిక మొత్తాల ను రైతుల నుండి వసూలు చేస్తున్నారు. ఈ నిజం జగమెరి గిన సత్యం. అయినప్పటికీ అటువంటి షాపు యజమానుల పై చర్యలు లేవు. ఇదిలా ఉండగా ఇటీవల 80 టన్నుల యూ రియాను పొందూరు మండలం తుంగపేటకు పది టన్నులు, తరుబుజ్జిలి మండలం రొట్ట వలసకు పదిటములు సరుబు జ్జిలి మండలం రొట్టవలసకు పది టన్నులు, బూర్జమండలం కొల్లివలసకు పది టన్నులు, కొత్తవలస కొర్లకోట గ్రామాలకు 20 టన్నులు మండాదికి పది టన్నులు ఒక హెూల్సేల్ వ్యాపారి నుండి ఆయా స్థానిక నాయకులకు అందేలా వ్యవసాయ అధికారి దగ్గరుండి చర్యలు చేపట్టినట్లు తెలిసింది. మార్క్ ఫెడ్ ద్వారా వచ్చే ఎరువులు, ప్రైవేటు వ్యాపారుల నుంచి వచ్చే ఎరువులు ఎటు వైపు వెళ్లాలా అనేది స్థానిక వ్యవసాయ అధికారి దగ్గరుండి పర్యవేక్షిస్తున్నట్లు సమాచారం. ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు జిల్లా కలెక్టర్ల సమావేశంలో ఎరువులు కొరతపై స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినప్పటికీ, జిల్లా కలెక్టర్లు వ్యవసాయ అధికారులకు నిర్దిష్ట సమాచారాన్ని అందించినప్పటికీ రాజకీయ పలుకుబడితో ఎరువులు పక్క దారి పడుతున్నాయి అన్న విమర్శలు ఉన్నాయి. ఏది ఏమైనప్పటికీ అధికారుల నిర్లక్ష్యం కార ణంగానే కొంతమంది అడ్డదారిన ఎరువును పక్కదారి పట్టిస్తు న్నారని తెలుస్తోంది. జిల్లా అధికారుల పర్యవేక్షణలో గోదాములలో బఫర్ స్టాక్ గా ఉన్న ఎరువులు వాస్తవ స్థితి వచ్చేసరికి ఏమవుతున్నాయో అధికారులకే తెలియాలి. ఇప్పటికైనా ఉన్నతాధికా మండ లంలో ఉన్న భూమి కంటే వచ్చే ఎరువులు అధిక శాతం లో ఉన్న ప్పటికీ ఎందుకు కృత్రిమ కొరత ఏర్పడిందో పరిశీలించి చర్య లు తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. తనకున్న 15 ఎకరాల తో పాటు మరి కొంతమంది రైతుల నుంచి భూ మిని కౌలుకు చేస్తున్న కొత్తవలస గ్రామానికి చెందిన కూన మురళీకృష్ణ పలుమార్లు వ్యవసాయ అధికారుల చుట్టూ తిరిగినప్పటికీ ఫలితం దక్కలేదని ఆవేదన చెందారు. తొగరాం సచివాలయ పరిధిలో తన భూమిని ఈ కేవైసీ చేయించినప్పటికీ మూడు కట్టలు మాత్రమే ఇచ్చారని మురళీకృష్ణ వాపోయారు. కొత్తవలస లో ఉన్న ప్రైవేటు దుకాణదారుడు వ్యవసాయ అధికారి వద్ద నుండి చీటీ తెస్తే ఇస్తామన్నారు అని తెలిపారు. చీటీ ఉన్నప్పటికీ అధిక ధరలకే ప్రైవేట్ దుకాణదారుడు కూడా అందిస్తున్నారని,ఈ దోపిడీని నియంత్రించాల్సిన అధికారులు చూసి చూడనట్లు వ్యవహ రిస్తున్నారు.

ఎంపీపీ డాక్టర్ దాసు పరామర్శ

విశాలాంధ్ర-సోంపేట: ఈ మండలం గొల్లవూరు ఎంపీటీసీ ప్రతినిధి పిన్నింటి రేఖారావు తల్లి కాంతమ్మ అలాగే వైసీపీ నేత పాలవలస గ్రామంలో పితాంబర్ సూర్యనారాయణ కుమారుడు ఈశ్వరరావు ఇటీవల మృతి చెందడంతో ఆ రెండు కుటుంబాలను ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసు పార్టీ కార్యకర్తలతో కలిసి శుక్రవారం పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వైస్ ఎంపీపీ గుర్రాల శ్రీను, దువ్వ ఢిల్లీరావు, మర్ల శంకరరావు, పిన్నింటి ఈశ్వరరావు, పొడుగు కామేష్, గుమ్మడి ధర్మారావు, కె.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఎస్పిటి 4:

నేడు ప్రత్యేక వైద్య శిబిరం

విశాలాంధ్ర-సోంపేట: నేడు ప్రభుత్వ సామాజిక ఆసుపత్రి సోంపేటలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ తుంగాన వెంకటేష్ ఒక ప్రకటనలో తెలిపారు. స్వస్థ్ నారీ స్వశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం కింద శనివారం వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గైనకాలజీ, చిన్నపిల్లల వైద్యం, దంత సమస్యలపై ప్రత్యేక నిపుణులతో నిర్వహించే ఈ శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సమన్వయంతో పనిచేసి మంచి ఫలితం తీసుకురండి

- నియోజకవర్గంలో పార్టీ పరిస్థితి జగన్ ఆరా !

విశాలాంధ్ర-కవిటి: శాసన మండలి సమావేశాలలో మీ ని యోజ కవర్గం సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి ప్రయత్నించాలని శ్రీకాకుళం నియోజకవర్గ స్థానిక సంస్థల శాసనమండలి సభ్యులు నర్తు రామారావుకు పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సూచించారు. ఎమ్మెల్సీలతో తాడేపల్లి లోని కేంద్ర పార్టీ కార్యాలయంలో సమావేశం అయ్యారు. అనంతరం పార్టీ ముఖ్య నాయకులతో విడివిడిగా మాట్లాడారు.ఈ సందర్భంగా ఇచ్ఛాపురం నియోజకవర్గంలో ఈసారి పార్టీ జెండా ఎగరాలని.. అంతా కలిసికట్టుగా పనిచేసే విజయం సాధించాలని జగన్మోహన్ రెడ్డి సూచించారు. కష్టపడి పని చేసే వారికి తగిన గుర్తింపుతో పాటు, భవిష్యత్తులో అవకాశాలు కల్పిస్తానని భరోసా ఇచ్చారు.నియోజకవర్గంలో నాయకుల పనితీరు, ఏ విధంగా ఉందని అడిగి తెలుసుకున్నారు. గతంలో నామినేటెడ్ పదవులు పొందిన నాయకులు పార్టీ కోసం ఏ రకంగా పని చేస్తున్నారో మొదలగు వివరాలపై ఆరా తీశారు. వచ్చినటువంటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మండలిలో ప్రాంతీయ సమస్యలపై పోరాటం చేయాలని సూచించారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు కూటమి ప్రభుత్వంపై వ్యతిరేకత చూపిస్తున్నట్టు సర్వేలు అందుతున్నాయని,రాబోయే సార్వత్రిక ఎన్నికలలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విజయం తథ్యమని శ్రేణులకు తెలిపారు.అధికార పార్టీ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి,సమిష్టిగా పనిచేసి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.ప్రత్యేకించి ఇచ్ఛాపురం నియోజకవర్గంలో పెద్దన్న పాత్ర పోషించి పార్టీ శ్రేణులను సమన్వయం చేయాలని రామారావుకు సూచించారు.

తెలికిపెంటలో స్వస్థనారి సశక్త్ పరివార్ అభియాన్.



విశాలాంధ్ర-సరుబుజ్జిలి: తెలికిపెంట ఆరోగ్య కేంద్రంలో స్వస్థనారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ నందివాడ రాజ్యలక్ష్మి చేతులు మీదగా ప్రారంభించారు. ఇందులో భాగంగా సరుబుజ్జిలి మండలం పి. హెచ్.సి. సిబ్బంది డాక్టర్ సాహితీ ప్రియదర్శిని టెలిక పెంట గ్రామంలో శుక్రవారం మహిళలకు వివిధ రకాల స్క్రీనింగ్ పరీక్షలను నిర్వహించి, అవసరమైన వారికి తగిన వైద్య సేవలను అందించాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు నందివాడ గోవిందరావు మాట్లాడుతూ అక్టోబర్ రెండు వరకు పలు గ్రామాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించ నున్నారని, మండల మహిళా సమాజం సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్య సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశావర్కర్స్ పాల్గొన్నారు.

జిల్లా స్థాయి పోటీలకు కవిటి విద్యార్థుల ఎంపిక

విశాలాంధ్ర-కవిటి: ఇటీవల పలాస మండలంలో మూడు రోజులు పాటు జరిగిన డివిజన్ స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెలక్షన్స్లో భాగంగా కవిటి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు డివిజన్ లెవల్లో సత్తా చాటి జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. బ్యాడ్మింటన్లో తరుణ్ బెహరా,మండల ప్రణీత్, కోకో మరియు 100 మీటర్స్ పరుగు పందెంలో బెహరా కుమారి, లాంగ్ జంప్ మరియు 100 మీటర్ల పరుగు పందెంలో పరిమి ల్లి ప్రవీణ్, డిస్కస్ త్రోలో కౌశిక్ జిల్లా స్థాయికి ఎంపిక అయ్యారు. ఎంపిక అయిన విద్యార్థులను పాఠశాల హెచ్ఎం విశ్వనాథం, ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు. జిల్లా స్థాయిలో కూడా మరింత రాణించి రాష్ట్రస్థాయికి ఎంపిక అవ్వాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు ప్రకాష్ రావు, దీనారావ్ లతో పాటు ఉపాధ్యాయులు జానకిరావు, జగదీశ్వరరావు, కుర్మయ్య, గిరిబాబు, సంయుక్తారాణి, ధనలక్ష్మి, పద్మజ తదితరులు పాల్గొన్నారు.

అక్షరాస్యత శాతాన్ని పెంచాలి : మండల అధ్యక్షులు గోపి

విశాలాంధ్ర-జలుమూరు: గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న నిరక్షరాస్లను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని మండల అధ్యక్షులు వాన గోపి అన్నారు. శుక్రవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో డ్వాక్రా సంఘ సభ్యులకు జరిపిన ప్రత్యేక శిక్షణ శిబిరాన్ని ఆయన పాల్గొని మాట్లాడారు. అనేక కార్యక్రమాల ద్వారా గతం లో అక్షరాస్యత కార్యక్రమం జరిగిందని నేటికీ నిరక్షరాస్యులు ఉండడం ప్రభుత్వం గుర్తించి ప్రస్తుతం వికాస్ కార్యక్రమంలో ద్వారా నిరక్షరాస్తం తొలగించే కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఆయన అన్నారు. ఎంపీడీవో బి చిన్నమ్ముడు మాట్లాడుతూ ప్రస్తుతం 140 మంది ఎన్ ఆర్ జి ఎస సిబ్బంది 240 మంది వెలుగు సిబ్బందిని వాలంటరీలుగా నియమించినట్లు వారి పరిధిలో గ్రామాల్లో నిరక్షరాస్యులుగా ఉన్నవారిని అక్షరాస్యులుగా చేయాలని సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో తాసిల్దార్ జె రామారావు, మండల విద్యాశాఖ అధికారులు బి మాధవరావు, ప్రసాదరావు పలువురు పాల్గొన్నారు.

ఎన్.జి.ఎఫ్ ఆటల పోటీల్లో సత్తా చాటిన సొండిపూడి విద్యార్థులు

విశాలాంధ్ర-మందస: ఇటీవల నిర్వహించిన ఎన్ జి ఎఫ్ పలాస నియోజకవర్గ ఆటల పోటీలలో మండలంలోని సొండిపూడి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. అండర్ 14 విభాగంలో 200 మీటర్ల పరుగు పందెంలో పి.తారకేశ్వరరావు, కబడ్డీ కె.ధర్మతేజ, అండర్ 17 విభాగంలో 1500 మీటర్ల పరుగు పందెంలో పి.రాహుల్ లు పలాస నియోజకవర్గ స్థాయిలో విజయం సాధించి, జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుందర్ సాల్మన్ ఎంపికైన విద్యార్థులను , విజయానికి కారకులైన వ్యాయామ ఉపాధ్యాయులు ఎస్.విజయ్ ను ప్రత్యేకంగా అభినందించారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర-మందస: మండలంలోని పలు గ్రామా లలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ అధికారులు ప్రకటన తెలి పారు. మందస మండలంలోని హరిపురం 11 కె. వి ఫీడర్‌కు ఆనుకుని ఉన్న చెట్లు మరియు కొమ్మ లను తొలగించే నేపథ్యంలో శనివారం హరిపురం, బాలిగాం, వీరభద్ర, రంగనాథపురం, బి.ఎం పురం రోడ్డు లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని పలాస డివిజన్ విద్యుత్ శాఖ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.యజ్ఞేశ్వరరావు తెలిపారు. వినియోగదారులు విద్యుత్ అంతరాయాన్ని దృష్టిలో ఉంచుకుని సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

ఎస్వీజే ఆవరణంలో మెగా రక్తదాన శిబిరం

విశాలాంధ్ర-కవిటి: కవిటిలోని ఎస్వీజే కళాశాల ఆవరణంలో బీఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ ఆదేశాలు మేరకు శుక్రవారం మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. టెక్కలి ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్ బ్యాంకు డాక్టర్ సునీత మరియు సిబ్బంది ఆధ్వర్యంలో డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ 1, 2 విద్యార్థులు పాల్గొని రక్తదానం చేశారు. ఇందులో 25 యూనిట్ల రక్తాన్ని సేకరించడం జరిగింది. అనంతరం రక్తదానం చేసిన విద్యా ర్థులకు ఎస్వీజే మేనేజ్మెంట్ బివివి ప్రసాదరావు, బి. ఝాన్సీ, డాక్టర్ సునీత, ప్రిన్సిపాల్ ఎం. భాస్కరరావు, ఎన్ఎస్ఎస్ పీవో ఆర్.మహేష్ విద్యార్థులను అభినందించి వారికి ధ్రువపత్రాలు అందజేశారు.

ఐతమ్ లో పీసీబీ డిజైన్ వర్క్‌షాప్ శిక్షణ ప్రారంభం

విశాలాంధ్ర-టెక్కలి: మండలంలోని స్థానిక ఐతమ్ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో సిఎమ్ ఎక్సలెన్స్ ల్యాబ్ నిర్వహిస్తున్న పీసీబీ డిజైన్ పై ఐదు వారాల వర్క్‌షాప్ శిక్షణ ప్రారంభమైనట్లు కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వివి. నాగేశ్వరరావు తెలిపారు. ఈ వర్క్‌షాప్ సెప్టెంబర్ 15 నుండి అక్టోబర్ నెల చివరి వారం వరకు జరుగుతుందన్నారు. ఈ శిక్షణను ఎపిఎస్ఎస్డిసి తరపున మహిధర్, ఎస్.కె. రుబీనా లు శిక్షణను అందిస్తున్నారని,కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎఎస్. శ్రీనివాసరావు, ఈసిఈ విభాగాధిపతి డా. వి.అశోక్ కుమార్, ఎపిఎస్ఎస్డిసి స్పాక్ డా. బి.రామారావు, విభాగ కోఆర్డినేటర్ డా. ఇ.జయ పర్యవేక్షిస్తున్నారు. ఈ వర్క్‌షాప్ ద్వారా విద్యార్థులు పరిశ్రమలు కు అవసరమైన ప్రాక్టికల్ నైపుణ్యాలు సాధించి, భవిష్యత్తు తరంలో పోటీతత్వం పొందగలరని నిర్వాహకులు తెలిపారు.

నిరీక్ష రాశులను అక్షరాస్యత పెంచేందుకు శిక్షణ తరగతులు.

విశాలాంధ్ర - పోలాకి : కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు గ్రామీణ ప్రాంతాల్లో నిరక్షరాశులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు అక్షరాంధ్ర ఉల్లాస్ పథకం ద్వారా రెండు రోజులు పాటు ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో రవికుమార్ ఆధ్వర్యంలో ఉల్లాస్ పథకం ద్వారా వాలంటరీలకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రైనింగ్ టీచర్ ఉమా భాస్కరరావు ఉల్లాస్ సమాజానికి ఉపయోగం అనే పాటలు తో ప్రారంభించి అతి సులువుగా వాలంటరీలకు శిక్షణ బోధించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ మండలంలో 1,12,000 పైగా నిరీక్షరాశులు ఉన్నారని 11 వేలకు పైగా వాలంటీర్లకు నియమించినట్లు శిక్షణ తరగతుల్లో ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో సూర్య ప్రకాష్ వాలంటరీలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల నుంచి వచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

జిల్లా ఎస్పీ మహేశ్వర రెడ్డి.

విశాలాంధ్ర-పలాస: ప్రజల నుంచి వచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా ఎస్పీ కెవి మహే శ్వర రెడ్డి సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు.శుక్రవారం కాశీబుగ్గ పోలీసు స్టేషన్ ఆవరణంలో నిర్వహించిన ప్రజా గ్రీవెన్స్ లో వివిధ సమస్యలపై ప్రజలు నుంచి అర్జీలు స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన అర్జీలను సత్వర పరిష్కారానికి పోలీసు అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని ఆదేశించారు.జిల్లాలోని కాశీబుగ్గ,టెక్కలి సబ్ డివిజన్ పరిధిలో వివిధ ప్రాంతాల నుంచి ప్రతి శుక్రవారం కాశీబుగ్గ పోలీసు స్టేషన్ లో ప్రత్యేకంగా నిర్వహిస్తున్న పబ్లిక్ గ్రీవెన్స్ కార్యక్రమంలో ప్రజా పిర్యాదులు సేకరిస్తున్నట్లు తెలిపారు. పరిసర ప్రాంతాల నుంచి వచ్చిన పలువురు పిర్యాదు దారులు తమ వినతి పత్రాలను అందజేశారు.అర్జీలు స్వీకరించిన వినతులను జిల్లా ఎస్పి స్వయంగా పరిశీలించి సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి త్వరితగతిన పరిష్కరించాలని అక్కడికక్కడే ఆదేశించారు. ఈ ప్రజా పిర్యాదులల్లో పౌర సంబంధాలు,కుటుంబ,ఆస్తి గొడవలు, మోసపూరితమైనవి ఇతరత్రా అంశాలపై పలు ఫిర్యాదులు ప్రజల వద్ద నుంచి జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి స్వీకరించారు.

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి : డాక్టర్ సంధ్యారాణి

విశాలాంధ్ర-జలుమూరు: గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జలుమూరు ప్రాథమిక వైద్యాధికారిని సంధ్యారాణి అన్నారు. శుక్రవారం లింగాలవలస లో జరిగిన స్వస్థ నారి సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. అంగన్వాడీ పిల్లలు బాలింతలు చేపట్టవలసిన కార్యక్రమాలను ఆమె వివరించారు. పిల్లల్లో పౌష్టికాహారం సమృద్ధిగా ఉండాలని దానికి తల్లిదండ్రులు అంగన్వాడి సిబ్బంది పరిశీలించాలని అన్నారు. ఆమెతోపాటు ఆయుష్ వైద్య అధికారి శివ సిహెచ్ఓ పద్మావతి వైద్య సిబ్బంది ఆరోగ్య కార్యకర్తలు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

అంగన్వాడి కేంద్రాలలో ఘనంగా పోషణ మాస మహొత్సవాలు

విశాలాంధ్ర-టెక్కలి: చిన్నారులు గర్భిణీలు బాలింతలు పోషకాహారం పై అవగాహన కనిపించేందుకు ఈనెల 17 నుంచి అక్టోబర్ 16 వరకు పోషణ మాస మహొత్సవాన్ని నిర్వహించమని శిశు సంక్షేమ శాఖ అధికారిని విద్యా శతాపతి ఆదేశాల మేరకు మండలంలోని స్థానిక అంగన్వాడి కేంద్రాలలో పోషణ మాస మహొత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఆదిఆంధ్ర వీధి అంగన్వాడీ కేంద్రంలో... మండలంలోని స్థానిక ఆదిఆంధ్ర వీధి అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం 8వ రాష్ట్రీయ పోషణ మాసం వేడుకలు ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా అంగన్వాడి కార్యకర్త దేవాది అనిత పోషణ సంరక్షణలో పురుషుల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం అనే అంశం పై మహిళలకు అవగాహన కల్పించారు. ప్రతి ఇంటిలో ఉన్న పురుషులను పిల్లల పోషణ,సంరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్నట్లు చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సహాయకరాలు, గర్భిణీలు, బాలింతలు, పిల్లలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.. ఈ కార్యక్రమంలో అంగన్వాడి నాయకురాలు శకుంతల, గర్భిణీ లు, బాలింతలు, చిన్నారులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

వైద్యశిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్: భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా దేశం నలుమూలల సేవా వారోత్సవాలను నిర్వహిస్తున్నారు. ఇందులో భాగముగా శ్రీకాకు ళం నియోజకవర్గ మండల ఒప్పంగి గ్రామంలో బిజెపి జిల్లా, ఓబిసి ఉపాధ్యక్షులు చిట్టి. తవుడు ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరంతోపాటూ, ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఒప్పంగి గ్రామం, గాంధీ నగర్ కోలనీలో జరిగిన వైద్యశిబిరంలో ముఖ్య అతిధులుగా బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పైడి వేణుగోపాలరావు పాల్గొని శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినవేడుకలను ప్రజలకు ఉపయోగపడే విధంగా అన్ని రాష్ట్రాల్లో జరుగుతున్నాయని, మోడీ ప్రపంచంలో మేటి సారధిగా నిలిచారని, ఈ మెగా వైద్య శిబిరానికి సుమారు రెండు వందలకు పైగా గ్రామస్థులు పాల్గొని పరీక్షలు చేసుకున్నారని, రక్తదాన శిబిరంలో యువత పాల్గొని ఎంతోమంది ప్రాణాలు కాపాడటంలో బాగమయ్యారన్నారు. అనంతరం రోగులకు ఉచితమందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు బిర్లింగి ఉమామహేశ్వరరావు, గొండు పెద్దబాబు, పూడి తిరుపతిరావు, డిఎస్ మోహనరావు, అట్టాడ రవి బాబ్జీ, జీ కృష్ణ మూర్తి, రెడ్డి నారాయణరావు, జీ శ్రీనివాస్, యస్ వెంకటరావు, డాక్టర్ సుందరరావు, పి సురేష్ సింఘ్ గ్రామస్తులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరా కు అంతరాయం

విశాలాంధ్ర-రణస్థలం: మండల కేంద్రంలో శనివారం నేషనల్-16 విస్తరణకు విద్యుత్ లైన్లు మార్చుట నిమిత్తం 33/11 కే వి రణస్థలం విద్యుత్ ఉప కేంద్రంలోని 11 కేవీ సంచాం ఫీడర్ పరిధిలో గల బంటుపల్లి, కంబాలపేట, తిరుపతిపాలెం, పున్నసపాలెం, సీతంపేట తదితర గ్రామాలకు ఉదయం 11 గం నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం కలుగును. కావున వినియోగదారులు సహకరించాలని రణస్థలం ఏఈ తిరుపతిరావు వినియోగదారులను కోరారు.

గాలి కుంట వ్యాధికి టీకాలు వేయంచండి.

విశాలాంధ్ర-సరుబుజ్జిలి: సరుబుజ్జిలి గ్రామం సరుబుజ్జిలి మండలంలో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ప్రాంతీయ పశువైద్య శాల సహాయ సంచాలకులు డాక్టర్ రోణంకి ఆనందరావు ఆధ్వర్యంలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించారు. ఈ టీకా కార్యక్రమంలో సహాయ సంచాలకులు డా.ఆనందరావు మాట్లాడుతూ వ్యాధి రాకముందే ఈ వ్యాధి నివారణకు ప్రభుత్వం టీకా కార్యక్రమం ద్వారా పశువులకు ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ టీకా కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది తమ్మినేని ప్రతాప్, వెన్నెలవలస మరియు ఎచ్చెర్ల పశువైద్య డిప్లొమా విద్యార్థులు పాల్గొన్నారు, ఏ.ఎమ్.సి డైరెక్టర్ ప్రతినిధి ఎండ రామారావు, గ్రామ పెద్దలు బెండి శ్రీనివాసరావు కూన రమణ, పాతిన శ్రీనివాసరావు, చింతాడ తేజ సి.హెచ్. ధనుంజయ మరియు పాడి రైతులు పాల్గొన్నారు.

గట్కక్రీడలో రాష్ట్ర స్థాయిలో రాణించిన సత్యవరం పాఠశాల విద్యార్థులు

విశాలాంధ్ర-నరసన్నపేట: మండలంలోని సత్యవరం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు గట్క క్రీడలో రాష్ట్ర స్థాయిలో 2వ ఛాంపియన్ షిప్ సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, వకుళ రత్నమాల ఆధ్వర్యంలో విజేతలైన క్రీడాకారులకు, కోచ్‌లకు శుక్రవారం ఘనంగా సన్మానించి, అభినందించారు. ఈ నెల 13, 14వ తేదీల్లో నిర్వహించిన గట్క క్రీడలు విజయవాడలోని ఆంధ్ర లయోలా కళాశాలలో నిర్వహించారు. అనంతరం ఎం.పి.పి, ఆరంగి మురళీధర్ మాట్లాడుతూ గట్క క్రీడల్లో రాష్ట్ర స్థాయిలో గోల్డ్ మెడల్ 8మందికి, సిల్వర్ మెడల్ 12 మందికి రావటం పాఠశాలకు, గ్రామానికి గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ-2, పి.దాలినాయుడు, విద్య కమిటీ చైర్మన్, శాంతా నాగరాజు, వైస్ చైర్మన్, లక్ష్మీ, జగదీష్‌బాబు, టిడిపి జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు, బలగ ప్రహర్షకుమార్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామానికి చెందిన యువజన సభ్యులు పాల్గొన్నారు.

పకడ్బందీగా పెట్రోలింగ్ గస్తీ విధులు నిర్వర్తించాలి : జిల్లా ఎస్పీ

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం: జాతీయ రహదారి మార్గంలో 24 గం.లు అప్రమత్తంగా ఉంటూ, పకడ్బందీగా హై వే పెట్రోలింగ్ గస్తీ విధులు నిర్వర్తించాలని హై వే పెట్రోలింగ్ సిబ్బందికి జిల్లా ఎస్పీ కె.వి మహేశ్వర రెడ్డి పలు సూచనలు చేశాను. శ్రీకాకుళం నుంచి కాశీబుగ్గ వరకు జాతీయ రహదారి 16, మార్గమధ్యలో ఉన్న హైవే పెట్రోలింగ్ వాహనాలను శుక్రవారం జిల్లా ఎస్పీ తనిఖీ చేసి సిబ్బంది యొక్క విధి విధానాలపై ఆరా తీశారు. ఈ క్రమంలో సిబ్బందితో మాట్లాడుతూ నిరంతరం వాహన తనిఖీలు చేస్తూ, అనుమానిత వ్యక్తులను ప్రశ్నిస్తూ ఉండాలన్నారు. హై వేల పై వేగంగా నడిపే వాహనాలు, అనుమానాస్పద వాహనాలు, మద్యం సేవించి డ్రైవింగ్ చేసే వారు, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. గంజాయి, పశువుల అక్రమ అక్రమ రవాణా చేసే వాహనాలు గుర్తించి సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులకు సమాచారం అందివ్వాలని సూచించారు. వేకువజామున సమయంలో టోల్ ప్లాజ్,చెక్ పోస్టులు వద్ద వాహన చోదకులకు నిరంతరం ఫెష్ వాష్ కార్యక్రమం జరిపించాలని పేర్కొన్నారు. ప్రమాద నివారణ, సహాయక చర్యల్లో భాగంగా ప్రమాద హెచ్చరిక, మలుపు, అతి వేగ నియంత్రణ సూచిక బోర్డులు, స్టాపర్స్ సోలార్ బ్లింకర్స్ నిర్వహణ సక్రమంగా ఉండేలా హైవే అథారిటీ వారి సమన్వయంతో చర్యలు తీసుకోవాలని పలు అంశాలు హైవే పెట్రోలింగ్ సిబ్బందికి జిల్లా ఎస్పీ దిశ నిర్దేశించారు.

విద్యార్థి దశలోనే పోటీతత్వం అలవర్చుకోవాలి

విశాలాంధ్ర-కవిటి: విద్యార్థి దశలోనే పోటీ తత్వాన్ని అలవర్చుకోవాలని ఎంఈవో-2 ఎస్.రామకృష్ణ అన్నారు. ఈ మేరకు శుక్రవారం విద్యాశాఖ ఆదేశాలు మేరకు కవిటి ప్రభుత్వ ఉన్నత పాఠశాల కవిటిలో బాలికా శిశు సంరక్షణపై వ్యాసరచన, వకృత్వ, డ్రాయింగ్ పోటీలను నిర్వహించారు. ఇందులో వివిధ పాఠశాలల నుంచి బాలికలు పాల్గొన్నారు. వ్యాసరచనలో రాజపురం జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన బి.శ్రీవల్లిక ప్రథమ, బోరివంక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెందిన ఎల్.మీనాకుమారి కి ద్వితీయ, కవిటి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన ఎం.సహస్రలు తృతీయ స్థానాలు సాధించారు. వకృత్వంలో కవిటి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన వి.సోనియ ప్రథమ,రాజపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఎల్.దర్శిని ద్వితీయ, బోరివంక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన బి.మేఘన తృతీయ స్థానాలు, డ్రాయింగ్ లో బోరివంక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఎం. ఐశ్వర్య, ప్రథమ, కవిటి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన బి. భవానీ కి ద్వితీయ, కొత్తపాలెం కేజీబీవీ పాఠశాలకు చెందిన కె. హేమలతలు తృతీయ స్థానాలు సాధించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం ఎన్.విశ్వనాథం, ఎన్.జగన్నాథం, గిరిబాబు, ఎన్.గంగయ్య,బి. తులసయ్య, పి. హేమారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పోషకాహార మాసోత్సవాల్లో గర్భిణీలకు అవగాహన కల్పించాలి

విశాలాంధ్ర-నరసన్నపేట: ఈ నెల 17వ తేదీ నుండి అక్టోబర్ నెల 16వ తేదీ వరకూ నిర్వహి స్తున్న పోషకాహార మాసోత్సవాల్లో అంగన్వాడీ సిబ్బంది గర్భిణీలకు, బాలింతలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించాలని ఐసిడియస్, పి.ఓ, పి.శోభారాణి అన్నారు. శుక్రవారం ఆమె విశాలాంధ్రతో మాట్లాడుతూ స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ఈ మాసోత్సవాల్లో ఆరు అంశాలపై గర్భిణీలకు అంగన్వాడీ సిబ్బంది చైతన్యం కలిగేలా ప్రతీ అంగన్వాడీ కేంద్రాల్లో సమావేశాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. పుట్టిన దగ్గర నుండి 6సంవత్సరాల వయస్సు ఉన్న చిన్నారులకు ఆహార విషయంలో తల్లులకు చైతన్యం కల్పించాలని, ఒబేసిటీకి గురైన చిన్నారులు, గర్భిణీ మహిళలు పోషకాహారంలో ఆయిల్, ఉప్పు, పంచదారతో పాటు జంక్ ఫుడ్స్ తగ్గించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడియస్ సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-కవిటి: క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న రోగులు ప్రభుత్వం ఉచితంగా అందించే మందులతో పాటు పథకాలను కూడా సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ పూడి లక్ష్మణరావు అన్నారు. ఈ మేరకు శుక్రవారం కవిటి సచివాలయంలో స్వస్త్ నారీ, సశక్త్ అభియాన్లో భాగంగా క్యాన్సర్ రోగులకు రాజపురం పీహెచ్సీ వైద్యులు శశిధర్ వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి అవసరమైన మందులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈవో ఎం.రవి, సిబ్బంది పాల్గొన్నారు.

మైదానం అభివృద్ధికి 70 వేలు సొంత నిధులు మంజూరు

విశాలాంధ్ర-జలుమూరు: సారవకోట మండలం తొగిరి ప్రాథమిక పాఠశాల మైదానం అధ్వానంగా ఉన్నందున గ్రామస్తులు కోరిక మేరకు రాష్ట్ర అధికార పార్టీ బీసీ సెల్ కన్వీనర్ ధర్మాన తేజ్ కుమార్ రూ.70వేలు పాఠశాలకు తన సొంత నిధులు అందజేశారు. పాఠశాల సిబ్బంది గ్రామస్తులు ధర్మాన తేజ్ కుమార్ ను అభినందించారు. ఆయనతోపాటు సారవకోట సహకార సంఘ అధ్యక్షులు సురవరపు తిరుపతి, ఆ పార్టీ నేతలు విల్లనంద్ కిషోర్, అభిమానులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు. యంత్రాలతో మైదానం పనులు ప్రారంభించారు.

ఘనంగా కాళీమాత సంబరం

విశాలాంధ్ర-కవిటి: మండలోని బొరివంక గ్రామంలో శ్రీ కాళీమాత అమ్మవారి సంబరం మహొత్సవాన్ని గురువారం అర్ధరాత్రి అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాళీమాత అమ్మవారిని అమ్మవారి గుడి నుండి గ్రామంలోకి తీసుకువచ్చే కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన పలు సాంస్కృతిక వీధి నాటకాలు భక్తులను ఆకట్టుకున్నాయి. ఈ సంబరం మహొత్సవాన్ని తిలకించేందుకు మండలంలోని వివిధ గ్రామాల నుంచి వందలాదిగా భక్తులు గ్రామానికి చేరుకోవడంతో గ్రామం అంతా జనసంద్రంగా మారింది.

బదిలీ ఉపాధ్యాయులకు సత్కారం

విశాలాంధ్ర-కవిటి: కవిటి మండలం సవసాన పుట్టుగ గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో విధులు చేపట్టి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, గ్రామస్తులు, విద్యార్థులు ఘనంగా సత్కరించారు. ఈ మేరకు శుక్రవారం బదిలీ ఉపాధ్యాయులు జగదీష్, గౌతమి, భారతి లకు మండల విద్యాశాఖ అధికారులు ధనుంజయ మజ్జి, సనపల రామకృష్ణ చేతుల మీదుగా ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు, పాల్గొన్నారు.

చింతమానుగూడ గిరిజనులకు విద్యుత్ బిల్లుల షాక్

ఒక్కొక్క ఇంటికి వేల రూపాయిల్లో విద్యుత్ బిల్లులు
వైసీపీనేతల సహకారంతో అధికారులకు ఫిర్యాదు

విశాలాంధ్ర కొత్తూరు : మండలం లో మారు మూల గిరిజన గ్రామం కారిగూడ పంచాయతీలో గల చింత మానుగూడ గ్రామంలో విద్యుత్ వినియోగదారులకు ఒక్కొక్క ఇంటికి నెలకు వేల రూపాయల మొత్తంలో విద్యుత్ బిల్లులు వచ్చాయి వారు లోబో దిబో మంటూన్నారు ఈ విషయం తెలుసుకున్న వైసీపీ నాయకులు చింతమాను గూడ వెళ్లి విద్యుత్ బిల్లుల బాధితులను తీసుకోని వెళ్లి కొత్తూరు విద్యుత్ అధికారులకు ఫిర్యాదులు చేసారు చింతమానుగూడ లో కొన్ని విద్యుత్ సర్వస్‌లకు వచ్చిన బిల్లులు ఇలా ఉన్నాయి సర్వీస్ నెంబర్ 5000014కు నెల బిల్ 7,501 రూపాయలు, సర్వస్ నెంబర్ 01,కి రూ.10,024లు. సర్వస్ నెంబర్ 017కు రూ. 2,996లు. సర్వీస్ నెంబర్ 010 కి రూ. 6,583లు.సర్వీస్ నెంబర్ 06కు రూ.5,227లు సర్వీస్ నెంబర్ 12కు రూ.7,792లు చొప్పును బిల్లులు వచ్చాయి ఇలా ఆ గ్రామంలో మరి కొన్ని సర్వీస్‌లకు కూడ అదిక మొత్తం విద్యుత్ బిల్లులు వచ్చాయని చింత మాను గూడ గిరిజనలు వా పోతున్నారు కాగా విద్యుత్ అధికారులు కు చింతమానుగుడా గిరిజనుల కు వచ్చిన అధిక మొత్తం విద్యుత్ బిల్లులు సమస్య పరిష్కారం చేసే వరకు వైసీపీ పార్టీ వారికి అండ గా ఉంటుంది అని కొత్తూరు మండల వైసీపీ కమిటీ అధ్యక్షులు గండివలస ఆనంద్‌రావు అన్నారు

బీజేపీ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం

విశాలాంధ్ర-హిరమండలం/పాతపట్నం: భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా సేవా పక్షోత్సవాలలో భాగంగా ఈ నెల 17 నుండి అక్టోబర్ 2 వరకు 15 రోజులపాటు అనేక సేవకార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని పాతపట్నం నియోజకవర్గం పాతపట్నం మండలం బీజేపీ మండల అధ్యక్షులు పడాల షణ్ముఖరావు ఆధ్వర్యంలోశుక్రవారం మెగా రక్తదాన శిభిరం భారతీయ జనతాపార్టీ కార్యాలయం పాతపట్నం లో జరిగింది.న్యూ శ్రీకాకుళం బ్లడ్ బ్యాంకు వారిచే లిరక్తదానం చేసి - ఒక జీవితం రక్షించడమే నిజమైన దేశ సేవ అనే నినాదంతో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా శ్రీకాకుళం జిల్లా బీజేపీ అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు హాజరయ్యారు. ఈ శిబిరం లో భారీ సంఖ్యలో యువకులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని రక్తదానం చేసారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర అధికార ప్రతినిధి పూడి తిరుపతి రావు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అట్టాడ రవిబాబ్జి బీజేపీ నాయకులు పోకతోట సింహాచలం, జిల్లా ప్రధాన కార్యదర్శి చింతు పాపారావు ,జిల్లా ఉపాధ్యక్షులు తాడేలా భూపతి, జిల్లా కార్యదర్శులు పనుకు సూర్యనారాయణ, కాపలా దమయంతి జిల్లా పూర్వ ఉపాధ్యక్షులు దుక్క శ్రీకాంత్ రెడ్డి కొర్రాయి బాల కృష్ణయాదవ్ పూర్వ నియోజక వర్గ ఇన్‌చార్జ్ సలాన శరత్, జిల్లా కార్యవర్గ సభ్యులు రాజన అప్పారావు నక్క వెంకటరావు వాన వెంకటరమణ పాతపట్నం మండల ప్రధాన కార్యదర్శి బడియాల బాబురావు, మండల అధ్యక్షులు రెళ్ల ఢిల్లీశ్వరరావు,, మహంతి రవి బురదా భాస్కరరావు, పాతపట్నం బీజేపీ నాయకులు, క్రియాశీలక కార్యకర్తలు, కొత్తూరు మండల క్రియాశీలక కార్యకర్తలు, మెలియాపుట్టి మండల నాయకులు, కార్యకర్తలు, హిరమండలం నాయకులు, కార్యకర్తలుఎల్ ఎన్ పేట మండల నాయకులు, కార్యకర్తలు,టెక్కలి నియోజకవర్గ యువకులు, ఏబీవీపీ నాయకులు, కాలేజీ విద్యార్థులు తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసారు.

సేవలే గుర్తింపునిస్తాయి : ఎంఈఓ

విశాలాంధ్ర-కవిటి: ఉపాధ్యాయులకు సేవలు గుర్తింపునిస్తాయని మండల విద్యాశాఖ అధికారి సనపల రామకృష్ణ కొనియాడారు. ఈ మేరకు శుక్రవారం మండలంలోని మడియారిపుట్టుగ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయురాలు జ్యోతి కి గ్రామస్తులు ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ మడియారి పుట్టుగ మండల పరిషత్ ప్రాథమిక పాఠ శాలలో 9 సంవత్సరాలు పైగా సేవలు అందించి బదిలీ పై వెళ్ళిన ఉపా ధ్యా యురాలు పొట్నూరు జ్యోతిని హెచ్ఎం వెంకటేష్, గామస్తులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు సమక్షంలో ఘనంగా సన్మానించడం జ్యోతి ఉత్తమ సేవలకు నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు కలిసి ఉపాధ్యాయురాలు పై ఉన్న గౌరవ సూచికగా బంగారు ముద్రిక ను బహుకరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఎస్ఎంసి సభ్యులు, రాయల్ యూత్ సభ్యులు, పాల్గొన్నారు.

సి.ఐ.టి.యులో చేరిన ప్రభుత్వాసుపత్రి కాంట్రాక్ట్ ఉద్యోగులు

విశాలాంధ్ర-నరసన్నపేట: స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న థర్డ్ పార్టీ కాంట్రాక్ట్ ఉద్యోగులు సిఐటియు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ గవర్నమెంట్ కాంట్రాక్టు, ఔట్ సోర్స్ ఎంప్లాయిస్ ఫెడరేషన్‌తో పాటు సిఐటియులో 30మంది సెక్యూరిటీ, శానిటేషన్ వర్కర్లు చేరారని ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు, ఆర్.సురేష్‌బాబు అన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో శానిటేషన్, సెక్యూరిటీ సిబ్బంది మాట్లాడుతూ ప్రభుత్వ జి.ఓలు అమలు కావటంలేదని, వర్కర్లు ఆవేదన వ్యక్తం చేశారు. అనేక సంవత్సరాలుగా పనిచేస్తున్న కాంట్రాక్టర్లు చేస్తున్న దోపిడీని అధికారులు అడ్డుకోవటం లేదన్నారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు, సురేష్‌బాబు మాట్లాడుతూ వర్కర్ల సమస్యలు పరిష్కారం కావాలంటే ఐక్యతతో ఉద్యమించటం మినహా మరో మార్గం లేదని తెలిపారు. సిఐటియు, కాంట్రాక్టు ఎంప్లాయి స్ ఫెడరేషన్ కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యే వరకూ పోరాటం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం జిజిహెచ్ కాంట్రాక్ట్, ఔట్ సోర్స్ టి5 వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు, మామిడి సూర్యనారాయణ, కార్యదర్శి, జె.వి.రమణ, ఆసుపత్రి శానిటేషన్, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

బీఆర్ఏయూకు గ్రీన్ ఆడిట్ గుర్తింపు

విశాలాంధ్ర, ఎచ్చెర్ల: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ యూనివర్సిటీకి మొదటి సారి గ్రీన్ ఆడిట్ గుర్తింపు లభించింది. జీసీ కన్సెల్టెన్సీ సర్వీసెస్ (గోరఖ్పూర్- ఉత్తరప్రదేశ్) ఈ గుర్తింపు ను ఇస్తూ వర్సిటీకి సమాచారం అందించింది. జీసీ కన్సెల్టెన్సీ సర్వీసెస్ డిప్యూటీ డైరెక్టర్ విశాల్ శ్రీ వాత్సవ్ నేతృత్వంలోని బృందం ఈ ఏడాది జూలై 22,23 తేదీల్లో క్యాంపస్లో పర్యటించింది. వర్సిటీలోని బోధన, పరి పాలన, పరిశోధన, సేవలు, సౌకర్యాలు, పర్యావరణ పరిరక్షణకు వర్సిటీ తీసుకుంటున్న చర్యలను ప్రశంసిస్తూ గ్రీన్ ఆడిట్ య సూనివర్సిటీగా బీఆర్ఏయూకు గుర్తింపు లభించింది. వర్సిటీ వీసీ ప్రొఫెసర్ కేఆర్ రజని, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ రెడ్డి తిర పతిరావు, సభ్యులు డాక్టర్ ఎన్.శ్రీనివాస్, డాక్టర్ జి.కిరణ్ కుమార్, డాక్టర్ పి. మాధవరావులను శుక్రవారం అభినందించారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి. అడ్డయ్య, వర్సిటీ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎస్.ఉదయభాస్కర్, డాక్టర్ ఎం. అనూరాధ, డాక్టర్ సీహెచ్.రాజశేఖరరావు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన డ్రోన్ టెక్నాలజీపై వర్క్‌షాప్ విశాలాంధ్ర, ఎచ్చెర్ల: ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల (శ్రీకాకుళం)లో డ్రోన్ టెక్నాలజీపై మూడు రోజుల పాటు నిర్వహించిన వర్క్షాపు శ క్రవారంతో ముగిసింది. రోజీస్ వర్చువల్ సొల్యూషన్ (విశాఖపట్నం) ఆధ్వర్యంలో ఈ నెల 17వ తేదీ నుంచి వర్క్షాపు నిర్వహించారు. డ్రోన్ తయారీ, ఎలా వినియోగించాలి అనే అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. వర్క్షాపులో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికేట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆమదాలవలస, శ్రీకాకుళం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల ప్రిన్సిపాల్స్ డాక్టర్ బి. జానకిరామయ్య, డాక్టర్ కె.నారాయణరావు, సంస్థ రీసోర్స్ పర్సన్ చైతన్య, వివిధ శాఖాధిపతులు, అధ్యాపక ?. లు పాల్గొన్నారు. అలాగే ఇండ్రస్టియల్ ట్రైనింగ్ రోజీస్ వర్చువల్ సొల్యూషన్తో పాలిటెక్నిక్ కళాశాల ఒప్పందం కుదుర్చుకున్నారు.

ఐ టి ఐ లలో ప్రవేశానికి ఆఖరి అవకాశం

విశాలాంధ్ర-ఆమదాలవలస: ప్రభుత్వ ప్రైవేట్ ఐటిఐ లలో ప్రవేశాలకు ఈనెల 27వ తేదీ వరకు అవకాశం ఉన్నట్టు స్థానిక సిద్ధార్థ ఐటిఐ ప్రిన్సి పాల్ పేడాడ శ్రీనివాసరావు తెలిపారు. మిగులు సీట్లు భర్తీకి సెప్టెంబర్ 27వ తేదీ వరకు దరఖాస్తులు చేసుకోవ చ్చ న్నారు. పదవ తరగతి పాసైన వారు ఎలక్ట్రీషియన్ ట్విట్టర్ వెల్డర్ ట్రేడులలో ప్రవేశాలకు అర్హులని తెలిపారు. మరిన్ని వివరాలకు 94927 4279 మరియు 94404 24309 నంబర్లను సంప్రదించాలని కోరారు.

డొంకూరుకు తీరనున్న విద్యుత్ వెతలు

జనవాణిలో జనసేనాని వినతికి స్పందన

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : తీరప్రాంత మత్స్యకార గ్రామాలైన డొంకూరు బూర్జపాడుల్లో విద్యుత్ సమస్యలపై గతంలో పలుమార్లు విన్నవించుకున్నా పట్టించుకోని అధికారులు ఆ ప్రాంతానికి చెందిన జనసైనికుడు జనవాణి, పి.జి.ఆర్.ఎస్‌ల ద్వారా సమర్పించిన వినతులకు స్పందించారు. విద్యుత్ వైర్లు తెగిపడి వేకువఝామున వేటకు వెళ్లేటప్పుడు మార్గ మధ్యలో విద్యుత్ ఘాతాలకు మత్స్యకారులు గురై ప్రాణాలు కోల్పోయిన సంఘటనలపై చలించిన జనసేన ప్రతినిధి చీకటి క్రిష్ణ ఆధ్వర్యంలో మత్స్యకార గ్రామాలకు చెందిన యువత కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం మంగళగిరిలో ఎమ్మెల్సీ పభుత్వ విప్ పిడుగు హరిప్రసాద్‌తో పాటు ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ వ్యక్తిగత కార్యదర్శికి సమస్యలను విన్నవించి, పి.జి.ఆర్.ఎస్‌లో ధరఖాస్తులు సమర్పించారు. స్పందించిన విద్యుత్ శాఖ ఏ.డి రవి శుక్రవారం మత్స్యకార గ్రామాల్లో ఏ.ఈ గోవిందరావు, ఇతర సిబ్బందితో కలిసి పర్యటించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. వీలైనంత త్వరగా తెగి పడిన విద్యుత్ తీగలు, శిథిలావస్థలో ఉన్న విద్యుత్ స్థంభాలను వీలైనంత త్వరగా మార్పిడి చేసి దసరా నాటికి ప్రజలకు మెరుగైన విద్యుత్ సేవలు అందించాలని ప్రజల సమక్షంలో చెప్పడంతో మత్స్యకారులు సంతోషాన్ని వ్యక్తం చేసారు. ఆ ప్రాంతంలో సుమారు 60 విద్యుత్ స్తంభాలు పూర్తిగా శిథిలావస్థలో ఉండటాన్ని అధికారులు గమనించి, చర్యలు తీసుకుంటామని తెలిపారు. సముద్ర తీరానికి వెళ్ళే మార్గంలో 20 స్థంభాలను అదనంగా ఏర్పాటు చేయాలని చీకటి క్రిష్ణయ్యతో కలిసి స్థానికుల విజ్ఞప్తి చేసారు. పరిశీలించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాబేలు సంరక్షణ కమిటీ గ్రామ సభ్యులు బి.లోకనాథం, చీకటి సూర్యనారాయణ, బుడ్డ పాపయ్య, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.